


ఓం నమోభగవతే శ్రీరమణాయ

# రమణ భాస్కర



సంపుటి : 7 సంచిక : 4 పుష్పం : 10-12 05-11-2001

ష్ట్రజుఖజుశ్రీజు ఔకజుఐచజుష్ట్రజు

**TELUGU SPIRITUAL FORTNIGHT MAGAZINE**

PAGES : 16

**VOL : 7 ISSUE : 4**

EDITOR

**P.S. RAMA RAJU**

EDITING

**P.H.V. SATYAVATHI**

(HYMA)

**SUBSCRIPTION**

Yearly : **Rs. 150/-**

Each Copy : **Rs. 8/-**

**ADDRESS**

ష్ట్రజుఖజుశ్రీజు ఔకజుఐచజుష్ట్రజు

SRI RAMANAKSHETRAM

**JINNURU - 534 265**

W.G.Dt., A.P.

**PUBLISHER**

P.S. RAMARAJU

LAKSHMI MODERN RICE MILL

**ULLAMPARRU - PALAKOL**

☎ 08814 - 24589, 24689

**PRINTER**

SHRIRAM GRAPHICS

BANK STREET - **PALAKOL**

☎ 08814 - 22438, 24278


## చిత్తశుద్ధి

మోక్షసుఖమును పొందుటకు చిత్తశుద్ధి ద్వారమువంటిది, భగవంతుడి పాదములను ఆశ్రయించి ఆయన ప్రీత్యర్థము పనిచేసిన ఎడల చిత్తశుద్ధి కలుగుతుంది. చిత్తశుద్ధిఉన్నవాడు మాత్రమే తననుతాను ఉద్ధరించుకొంటాడు. మమకారరహితుడు, పక్షపాతరహితుడు మాత్రమే చిత్తశుద్ధి సముపార్జించుకొంటాడు; వివేకవంతముగా జీవించగల్గుతాడు. చిత్తశుద్ధి గలవాడు మాత్రమే ధన్యుడు. అన్నివిధముల ప్రయత్నముచేసి జీవితయాత్ర ముగియకముందే చిత్తశుద్ధిని సముపార్జించుకోవాలి. తలంపులోకాని, మాటలో కాని, చేతలోకాని హింసాప్రవృత్తి పనికిరాదు. చిత్తశుద్ధి మానవుడిని అహంభావరహితుడుగా తీర్చి దిద్దుతుంది. కర్మఫలాసక్తిలేకుండా పని చేయటం నేర్చుకోవాలి. నిర్మలమైన, నిశ్చలమైన, పవిత్రమైన, ఏకాగ్రమైన చిత్తము మాత్రమే సత్యాన్వేషణకు యోగ్యత కల్గిఉంటుంది. సత్కర్మ ఆచరించుటవలన చిత్తమునకు లోచూపుకల్గుతుంది. చిత్తమును శోధించుటవలన జ్ఞానము, జ్ఞానమువలన శాశ్వతశాంతి కల్గుతాయి. ఈశ్వరుని భజించి, ధ్యానించి బుద్ధిలోని దోషములను అతిక్రమించవలెను. చిత్తశుద్ధికలవాడు మాత్రమే నామరూపములకు ఆధారముగాఉన్న పరమాత్మను దర్శించగలడు. క్రమశిక్షణ అలవర్చుకోవాలి. జనన మరణములకు కారణము కర్తృత్వబుద్ధి. చిత్తశోధనలేకుండా కర్తృత్వబుద్ధి నశించదు. మినహాయింపులులేకుండా ఈశ్వరుడికి శరణాగతిచేసినవాడికి కర్తృత్వబుద్ధి నశిస్తుంది; పరతత్త్వం తెలియబడుతుంది, బ్రహ్మానందం వరిస్తుంది, జీవితలక్ష్యం చేకూరుతుంది.


**ఈ సంచికలో...... సద్గురు శ్రీ నాన్నగారి అనుగ్రహ భాషణములు**

21-10-2001 పెదఅమిరం ........ 3

24-10-2001 శృంగవృక్షం ........ 8

29-10-2001 భీమవరం ........ 13






ఈశ్వరుడు తనకు కేటాయించిన పనిని శ్రద్ధగా, క్రమపద్ధతిగా నిర్వర్తించాలి. జీవలక్షణములనుండి విడుదలపొందుటకు శక్తివంచనలేకుండా కృషిచేయాలి. మహాత్ములతో సాంగత్యము అవసరము. చిత్తశుద్ధిని సంపాదించిపెట్టే కర్మలే నిజమైనకర్మలు. అవే శుభకర్మలు. భగవంతుడియందు భక్తిభావనలేకుండా చిత్తశుద్ధి సంపాదించుట సాధ్యముకాదు. అందరి హృదయాలలోను ఈశ్వరుడు అంతర్యామిగాఉన్నాడు. చిత్తశుద్ధిలేనివాడు ఈశ్వరసాక్షాత్కారము పొందలేడు. ఆత్మసిద్ధిని సాధించలేడు. దేహవాసనకు, లోకవాసనకు అతీతుడుకానివాడు ఆత్మజ్ఞానమును సముపార్జించలేడు. ఆత్మజ్ఞానము మాత్రమే ప్రత్యక్షమైనది.

- సద్గురు శ్రీనాన్నగారు

ఓం నమో భగవతే శ్రీ రమణాయ

## సద్గురు శ్రీ నాన్నగారి అనుగ్రహభాషణములు, 21-10-2001, పెదఅమిరం

ప్రియమైన ఆత్మబంధువుల్లారా,

ఉపాసనలేకుండా, భక్తిలేకుండా జ్ఞానంకలుగదు. భక్తి పిందిఅయితే జ్ఞానంపండు. భగవంతుడు ఒక్కడే. రూపాలు, నామాలు తేడాఉండవచ్చు. ఎవరు ఏమతంలోఉన్నా, వారి సాంప్రదాయాన్నిబట్టి ఏరూపాన్ని ఆరాధించినా వారు పొందేవస్తువుఒక్కటే. హిందూమతంఅంటే అది ఒక సనాతనధర్మం, ఒకజీవితవిధానం, అది ఒకవ్యక్తిచేత స్థాపించబడినదికాదు. మనం ఎలాజీవిస్తే మనలోఉన్న అజ్ఞానం నశిస్తుందో ఇందులో చెప్పబడింది. ఈభూమి ఎంతకాలంనుండి ఉందో మన సనాతనధర్మంకూడా అంతకాలంనుండి ఉంది. కొంతమంది భగవంతుడిని తల్లిగా దేవిరూపంలో ఆరాధిస్తారు, కొంతమంది తండ్రిగా రాముడు, కృష్ణుడు, శివుడు రూపంలో ఆరాధిస్తారు, కొంతమంది కుమారుడుగా గణపతి, కుమారస్వామి రూపంలో ఆరాధిస్తారు. కాని పరమాత్మఒక్కడే, బ్రహ్మంఒక్కటే. అందులో మీరు, నేను, ఈలోకంలో మనకు కనిపించే నామరూపాలు, మనం ఆరాధించే దేవతలు ఇవిఅన్నీ కల్పించబడినవి. రూపదృష్టి, నామదృష్టిలేకుండా మనం ఉండలేము. ఏదోఒకరూపానికి, నామానికి బంధింపబడిఉంటాము. భగవంతుడిరూపాన్ని, నామాన్ని ఆరాధించి మన నామరూపములనుండి విడుదలపొందాలి. మనోచాపల్యం తగ్గటానికి, అంతఃకరణ శుద్ధికోసం విగ్రహారాధనను పెద్దలుపెట్టారు. తాడు పాముగాకనిపిస్తోంది అనుకోండి మనకు భయం కలుగుతుంది, కర్రతెస్తాము కాని దగ్గరకువెళ్ళి లైటువేసిచూస్తే అదిపాముకాదు అదితాడే అనిమనకు అర్థమయినప్పడు భయంపోతుంది. అలాగే బ్రహ్మమే నీకులోకంగా కనిపిస్తోంది. ఈ నామరూపములుఅన్నీ తలంపులే, ఉన్నది బ్రహ్మంఒక్కటేఅని నీకు అర్థమయినప్పడు, నీలోదేహబుద్ధి పూర్తిగా నశించినప్పడు ఉన్నవస్తువు ఉన్నట్లుగా నీకువ్యక్తమవుతుంది.

ఏ శక్తివలన ఈ సృష్టిఅంతా నడుస్తోందో అది మన హృదయంలోను ఉంది. దానికి నామంలేదు, రూపంలేదు. ఆవస్తువును తెలుసుకోవటానికి కొన్ని నామరూపాలను మనపెద్దలు కల్పించారు. మన హృదయంలోఉన్న నిజం తప్పించి అన్నీ మనోకల్పితములు. మనం మాట్లాడేమాట మనకు దేవునిదయను సంపాదించిపెట్టాలి. మనం చేసేపనులు మనకు దేవునిదయను సంపాదించిపెట్టాలి, మనకువచ్చేతలంపులు మనకు దేవునిదయను సంపాదించిపెట్టాలి. మనంఎవరితోనైనా మాట్లాడేటప్పడు అవగాహనతో మాట్లాడాలి.



1A

మీఅందరికి నేను సహాయంచేయలేకపోవచ్చు. కానిమీరు అందరూబాగుపడాలి, శాంతిగాఉండాలి, సుఖంగాఉండాలి అనికోరుకోవటంలో దారిద్ర్యం ఎందుకు? నీకు భావదారిద్ర్యం ఉండకూడదు. బావదారిద్ర్యంలేకపోతే దేవునిదయ మనకు వస్తుంది. మీక్షేమాన్ని మీరు ఎలాకోరుకొంటున్నారో అలాగ ఇతరులక్షేమాన్ని మీరుకోరుకొంటే, మీమంచిని మీరుఎలా కోరుకొంటున్నారో అలాగ ఇతరులమంచిని మీరుకోరుకొంటే గంటలతరబడి ధ్యానంచేసేవారికంటే భగవంతుని దయముందు మీకుకలుగుతుంది. మూడు, నాలుగు అంగుళాలు ఉన్న నాలుకకు ఆరుఅడుగుల మనిషిని చంపేశక్తిఉంటుంది. నాలుకను స్వాధీనంలోపెట్టుకోవాలి. అంటే మాటవిషయంలో బహుజాగ్రత్తగాఉండాలి. అజాగ్రత్తగాఉంటే అదే నరకాన్ని తీసుకొనివస్తుంది. మాటలవిషయంలో జాగ్రత్తగాఉంటే అదేదేవునిదయను సంపాదించిపెడుతుంది. మనగురించి మనకంటే, మనగురించి భగవంతుడికే ఎక్కువతెలుసు. మనకు తలంపువస్తేగాని మనలోఏమి ఉందో మనకు తెలియదు. మనకు తలంపురాకముందే మనలో ఈవాసన ఉంది అని భగవంతుడికి తెలుస్తుంది.

గమ్యాన్ని పెట్టుకో. గమ్యంలేని జీవితంమంచిదికాదు. నిన్ను అజ్ఞానంలోనుండి, దేహబుద్ధిలోనుండి, పునర్జన్మలనుండి విడుదలచేసే బంగారం నీలోపలేఉంది. మన ఇంట్లోఉన్న బంగారంవలన భోగంవస్తుంది, నీలోపల ఉన్న బంగారంవలన జ్ఞానంవస్తుంది. అందుచేత నీవు ఏవృత్తిలోఉన్నా, నీవు స్త్రీ అయినా పురుషుడుఅయినా, నీకులంఏదిఅయినా నీలోపల ఉన్నవస్తువును తెలుసుకోవటమే నీ జీవితగమ్యం. నీలోపల ఉన్న బంగారాన్ని పట్టుకోవటానికి వీలుగా నీజీవితవిధానాన్ని తీర్చిదిద్దుకో. దేనిని తెలుసుకోవటానికి మీరు సాధనలుచేస్తున్నారో ముందుమీకు అవగాహనఉండాలి. మీరుప్రయాణంఅయ్యి వెళుతున్నారుఅనుకోండి ఎక్కడికివెళుతున్నారో ముందు నిర్ణయించుకొంటారు. అంతేగాని ఎక్కడికి వెళుతున్నామో మాకేతెలియదు, ఏబస్సుముందువస్తే అ బస్సుఎక్కుతాముఅంటే అర్థంలేదు. నీవు యాంత్రికంగాచేసే పనులవలన నీలోపల ఉన్నవస్తువు తెలియదు. భౌతికరంగంలోకాని, ఆధ్యాత్మికరంగంలోకాని మన అర్హతకు మించిఏదీరాదు. ఏదోసాధనచేస్తున్నాముఅంటే ఇది ఒకగంటలోవచ్చేదికాదు, ఒకగంటలో మీ మనస్సుఅణగదు, దీనికి బహుజన్మల కృషి అవసరం. పునర్జన్మను తీసుకొనివచ్చే వాసనలుఅన్నీ బయటకువస్తేకదా నీకు పరిశుద్ధత కలిగేది. మీరుఎంతసాధనచేసినా, ఎన్నియోగాభ్యాసాలుచేసినా మీ మనస్సుకు సూక్ష్మత్వంరావాలి. లోపల ఉన్నవస్తువు సూక్ష్మాతిసూక్ష్మంగాఉంది. నీమనస్సుకు సూక్ష్మత్వంవస్తే అది నీకు

అందుతుంది.

నేనుబ్రహ్మమును, నేనుబ్రహ్మమునుఅంటే ఇప్పడు నీవుఏద్వైతేనేను, నేనుఅంటున్నావో అదిబ్రహ్మంకాదు. అదిదొంగనేను, అదిదేహగతమైననేను, అదిమిధ్యానేను. నీవువిచారణచేసి ఈ మిధ్యానేనును తొలగించుకొంటే నీలోపల ఉన్న బ్రహ్మమే నీకు నిజమైన నేనుగావ్యక్తమవుతుంది. అదిజ్ఞానం. నీవుకానిఇంద్రియాలతోటి, నీవుకాని మనస్సుతోటి, నీవుకాని దేహంతోటి తాదాప్యంపొందుతున్నావు. ఇదికాదు, ఇదికాదుఅని వాటిని తొలగించుకొంటూవెళితే అప్పడునీవు పోతావనిభయపడకు, నీవుపోవు, నీవుఏదిగాఉన్నావో అదేనీకునేనుగా వ్యక్తమవుతుంది. అప్పడునీవు మహావెలుగులోనికి, జ్ఞానంలోనికి, శాంతిలోనికి వెళతావు. అప్పడు నీవుఇంక శవాలను మోయనక్కరలేదు. అదిదానివైభవం. వెళ్ళు, లోపలకువెళ్ళు. లోపల ఉన్నబంగారం నీచేతికిఅందేవరకు లోపలకువెళ్ళు. సత్పరుషులసహవాసంవలన, వైరాగ్యంవలన నీలోతులుపెంచుకొని నీలోపల బ్రహ్మంఎంతలోతులలోఉందో అక్కడివరకు ప్రయాణంచెయ్యి. ధ్యానంచేసేటప్పడు మొదటకష్టంగాఉన్నా చేయగాచేయగా ధ్యానం సహజమవుతుంది. పనిమానివేస్తే ధ్యానంబాగాజరుగుతుంది అనుకోవద్దు, పనిచేస్తున్నాకూడా ధ్యానంజరిగిపోతూఉండాలి. సైకిలునేర్చుకొనేటప్పడు పడిపోతూఉంటాము, మరల త్రొక్కుతూఉంటాము, అప్పడు నేర్పటానికి ఇంకోమనిషి సహాయం అవసరమవుతుంది. కాని సైకిలునేర్చుకొన్నాక బజారులో ట్రాఫిక్‌మధ్యలో త్రొక్కుకొంటూ వెళ్ళిపోతాము. అలాగే ప్రారంభంలో ధ్యానం కొద్దిగాకష్టంగాఉన్నా అది అలవాటుఅయితే నీవు ఏమిచేస్తున్నాకూడా లోపలధ్యానం సహజంగా జరిగిపోతూఉంటుంది. కొంచెంసాధనచేసేటప్పటికే సంతోషంవచ్చేస్తోంది. ఆసంతోషమే భరించలేకపోతున్నాను. నామనస్స అక్కడఆగిపోతోంది. మీరులోపలకువెళ్ళమంటున్నారు, ఇంకఅదినేను ఎలాభరించగలను అంటున్నాడు. సాధనచేసేటప్పడు మీకు మహిమలురావచ్చు, గౌరవంరావచ్చు వాటిని ఇముడ్చుకోవాలి. వాటివలన గర్వంరాకుండా చూసుకోవాలి. ఇలామధ్యలోవచ్చే విషయాలనుచూసి సంతృప్తిపడవద్దు. వాటిని ఇముడ్చుకోండి. ఈదేహం మరణించకముందే నీవుబ్రహ్మానుభవం పొందాలి. అదే నీజీవితగమ్యం. ఆగమ్యానికి చేరకముందు సాధనలో నీకు అనేక అనుభవాలు రావచ్చుకాని అక్కడఆగిపోవద్దు. నీలోపల ఉన్నబ్రహ్మంతప్పించి అన్నీనీమనోకల్పితములు. మనస్సునుదాటితేకాని నీకుబ్రహ్మానుభవం కలుగదు. అరుణాచలంవెళదామని ప్రయాణంప్రారంభించి మధ్యలో మద్రాసులోఉన్న ఆకర్షణలనుచూసి అక్కడఆగిపోతే నీవుఅరుణాచలంఎలావెళ్ళగలవు. అలాగే ఈలోకంలోఉన్న ఆకర్షణలనుచూసి, నీకుచేసే సన్మానాలనుచూసి సంతృప్తిపడితే నీప్రయాణంఆగిపోతుంది, గమ్యానికిచేరలేవు. అందువలన గమ్యాన్ని మర్చిపోవద్దు. నేను ఏదోప్రయత్నంచేస్తున్నాను. నా ప్రయత్నంవలన ఒడ్డుకురాలేను. మీదయకావాలిఅని అడుగుతున్నాడు. నీవుప్రయత్నంచెయ్యి, కృషిచెయ్యి, కృషిచేస్తూఉంటే కృపవస్తుంది. కోరిక, కోపంఉన్నచోట సంసారంఉంటుంది. నీవుఇంట్లో పదిమంది మధ్యన ఉండకపోయినా, నీవుఒంటరిగా ఏదోఒకచెట్టుక్రిందకూర్చొన్నా నీకు కోరిక, కోపంవస్తూఉంటే నీవుసంసారంలోఉన్నట్లే. సాధనలో సక్సెస్‌అవ్వటానికి శ్రద్ధ, సహనం రెండూ అవసరంఅని బాబాచెప్పారు. శ్రద్ధవలన నీలోపల ఉన్న బ్రహ్మాన్నితెలుసుకోవాలనే కాంక్ష పెరుగుతుంది, సహనంవలన లోతులుపెరుగుతాయి. మీరు ఏవిషయంగురించి ఆలోచిస్తున్నారో మీబుద్ధికి ఆగుణాలేవస్తాయి. మహాత్ములగురించి ఆలోచిస్తే వారిగుణాలుమనకువస్తాయి, ఏదైనాచెడ్డగురించి ఆలోచిస్తూఉంటే ఆచెడ్డగుణాలే మనకు వస్తాయి.

మనకు పరిస్థితులు అనుకూలంగాఉన్నప్పడు, అహంకారం అణిగిఉన్నప్పడు మనకు జ్ఞానంవచ్చేసింది, ఎంతోశాంతిగాఉంది అనుకొంటాము. అహంకారం విజృంభించినపుడు దానిప్రభావంఎంతఉందో, దానిశక్తిఎంతఉందో మనకు తెలుస్తుంది. అహంకారం విజృంభించినప్పడు ఇదిమంచి ఇదిచెడు అనేదికూడామనకుతెలియదు, ఆప్రవాహంలోకొట్టుకొనిపోతాము. అందువలన వివేకాన్ని కాపాడుకో, ఒక్కక్షణంకూడా ఏమరపాటుపనికిరాదు. ఒక్కక్షణం అజాగ్రత్తగాఉన్నా మాయవచ్చి నిన్నుకమ్మేస్తుంది. నాకుసంతోషంవస్తోందిఅంటున్నావు. సంతోషంఎవరికివస్తోంది? నేనుఅనేమొదటితలంపుకే ఈసంతోషంవస్తోంది. ఈవికారములుఅన్నీ దొంగనేనుకేవస్తున్నాయి. ఈనేనుఎవరు? ఎక్కడనుండివస్తోంది? అనిఆనేనువిచారణచెయ్యి. ఆనేను అణుగుతూఉంటే దానికివచ్చే వికారములుఅన్నీ అణిగిపోతాయి. దానిని విచారణచేసేశక్తి నీకు లేకపోతే మీరు అలాగేఉండండి అంతేగాని ఆనేనును అలంకరించవద్దు. నీసంతోషం ఒకతలంపు, దుఃఖంఒకతలంపు, దేహంఒకతలంపు, లోకంఒకతలంపు, నీవుఆరాధించే దేవుడుకూడాఒకతలంపు. జీవితంఅంతాతలంపులే. కానితలంపులులేనివస్తువు ఒకటి నీ హృదయంలోఉంది. ఆవస్తువునుపట్టుకో. దానిని పట్టుకోవటమే నీజీవితగమ్యం. ఆ ప్రయాణంలోనీవు వెనుకకుచూడవద్దు. నీమనస్సు లోకాన్నిచూస్తోంది, ఇష్టాలు, అయిష్టాలు,

ఉద్రేకాలుచూస్తోంది. ఇదిఅంతాద్వైతం. నీ మనస్సు ఎంతనిజమో నీమనస్సుచేత చూడబడేదికూడా అంతేనిజం. ఈద్వైతందాటకపోతే నీకు అద్వైతానుభవం కలుగదు. వెళ్ళు, లోపలకువెళ్ళు. తెలుసుకో, నీవు ఎవడిగాఉన్నావో వాడిని తెలుసుకోఅంటున్నారు భగవాన్. నీవు శరీరం అనుకొన్నప్పడు బ్రహ్మమే, నీవుమనస్సు అనుకొన్నప్పడు బ్రహ్మమే. ఇష్టాలు, విరోధాలు, గౌరవాలు ఇవిఅన్నీ నిజంకాదు. ఇక్కడ ఆగిపోవద్దు. నీవు ఏబ్రహ్మంగాఉన్నావో దానినితెలుసుకో. బ్రహ్మంగురించి తెలుసుకొన్నవాడు బ్రహ్మంఅవుతాడు నీతలంపులేనీచేతులకుబేడీలు, నీతలంపులేనీకాళ్ళకు సంకెళ్ళు. ఇక్కడ ఆగిపోవద్దు. నీహృదయంలోఒకనిజంఉంది. అదేబ్రహ్మం. నీవుఅక్కడకువెళ్ళి, అక్కడ ఉండటంనేర్చుకో.

స్నేహాలుఎందుకుచేయాలంటే భౌతికంగాను, ఆధ్యాత్మికంగాను పరస్పరం సహకరించుకోవటానికి స్నేహాలుచేయాలి, లేకపోతేస్నేహాలుఅనవసరం. తల్లిబిడ్డను ఏవిధంగాఅయితే క్షమిస్తుందో అలాగే నిజమైన స్నేహితులు ఒకరిపొరపాటును ఒకరుక్షమించుకొంటారు. అందుచేత వారిస్నేహం స్మశానంకువెళ్ళేవరకుఉంటుంది. మీకుఎన్నోబాధలు ఉన్నాయిఅనుకోండి. మీమనస్సు హృదయంవైపుకు పూర్తిగావెళ్ళనక్కరలేదు, కొంచెంఅటువైపుకుజరిగితేచాలు మీకుశాంతివచ్చేస్తుంది, సడన్‌గా మీబాధలుఅన్నీ మర్చిపోతారు. మెలుకువవచ్చాక స్వప్నంఅబద్ధంఅనిమనకుతెలుస్తుంది అలాగే హృదయంలోనికి వెళ్ళాక ఈలోకం, ఈవిషయాలు ఇవిఅన్నీ అసత్యంఅనిమీకుతెలుస్తుంది. హృదయంలోనికివెళ్ళి, అక్కడ స్థిరంగాఉండేవరకు సాధనవిడిచిపెట్టవద్దు, వివేకం విడిచిపెట్టవద్దు. మీరుగమ్యాన్ని చేరుకొనేప్రయత్నంలోపడిపోవచ్చు, పడిపోయామని ప్రయత్నంమానవద్దు. మీకుజీవితంలో అనుకూలపరిస్థితులు, ప్రతికూలపరిస్థితులువస్తూఉంటాయి. ఆపరిస్థితులుమధ్య మనం సాధనచేసుకొంటూవెళ్ళాలి. ఈదేహానికిమరణంరాకముందే సద్వస్తువునుపొందాలి. తాడునుపాముఅనుకొంటే ప్రమాదంలేదుగాని పామునుతాడుఅనుకొంటే ప్రమాదంవస్తుంది. అలాగే ఒకమంచివాడిని చెడ్డవాడుఅనుకొంటే ప్రమాదంలేదుగాని చెడ్డవాడిని మంచివాడుఅనుకొంటే ప్రమాదంలోపడతారు. అందువలన స్నేహాలవిషయంలో జాగ్రత్తగాఉండండి.



2A

ఓం నమో భగవతే శ్రీ రమణాయ

## సద్గురు శ్రీనాన్నగారి అనుగ్రహభాషణములు, 24-10-2001, శృంగవృక్షం

ప్రియమైన ఆత్మబంధువుల్లారా,

కొంతమంది జీవితంపొడుగునా ఇతరులగురించి ఆలోచిస్తారు, ఇతరులగురించి జీవిస్తారు, వారిటైముఅంతా ఇతరులగురించి ఖర్చుపెడతారు. వారిగురించివారు ఆలోచించుకోరు. ఇటువంటివారిని కొంతమందిని భగవంతుడు పంపిస్తాడు. అలాంటి వ్యక్తులలో వివేకానందుడుఒకడు. వివేకానందుడు మొదట ఆర్థికంగా చాలా ఇబ్బందిపడ్డాడు. నీవు ఇబ్బందిపడుతున్నావుకదా అన్నంకోసం అమ్మను అడుగు అని రామకృష్ణుడుచెప్పాడు. కాని నరేంద్రుడు అక్కడకువెళ్ళి జ్ఞానంకోసం అడిగేవాడు. దేవినిచూసేటప్పటికి నాకుఅన్నం అడగాలని ఉండటంలేదు, జ్ఞానంఅడగాలని అనిపిస్తోంది, జ్ఞానంఅడుగుతున్నానుఅని వివేకానందుడు చెప్పేవాడు. అది ఆయనయొక్కవైభవం. రామకృష్ణుడు అమ్మనుపూజించేవారు. దుర్గను స్మరించి స్మరించి, ధ్యానించి ధ్యానించి దేహభావనకు ఆయన దూరంఅయ్యాడు. ఏదైనా అమ్మసంకల్పం అనేవాడు రామకృష్ణుడు. దానివలన వ్యక్తిభావన తొలగిపోతుంది. మనం ఏమనుకొంటాముఅంటే వారువచ్చారు, వీరురాలేదు, వారుఅలాచేసారు అని అనుకొంటాము. దీనివలన అహంభావనపెరిగిపోతుంది. చదువుకోసం ఇంగ్లాండ్‌వెళతానుఅని తల్లితో గాంధీగారుచెప్పినప్పడు ఆయన తల్లిఏమిచెప్పారుఅంటే అక్కడ సారాత్రాగుతారు, మాంసంతింటారుఅని చెపుతున్నారు. అలాఅయితే నీవుఅక్కడకువెళ్ళవద్దు. నీవు పెద్దచదువులుచదవాలని, డబ్బుసంపాదించాలని నాకులేదుఅని చెప్పింది. నేను సారాత్రాగను, మాంసంముట్టనుఅని తల్లికి మాటఇచ్చి గాంధీగారు ఇంగ్లాండ్‌వెళ్ళారు. నేను ఎప్పడైనా ఉద్రేకంగా మాట్లాడుతూఉంటే, నామాటగాని, ప్రవర్తనగాని సరిగాలేకపోతే నాకు చెప్ప నేను సవరించుకొంటానుఅని గాంధీగారు భార్యతో చెప్పేవారు. I Love my Mother, But my Mother is India. నేను అమ్మనుప్రేమిస్తాను, కాని మాఅమ్మ భారతదేశంఅని గాంధీగారు, ఇంకా కొంతమంది పెద్దలు చెపుతూఉండేవారు. అనేకమంది దేశంకోసం వారి జీవితాలను త్యాగంచేసారు.

మరణించే దేహంతో ఇప్పడు మనకు ఎలా తాదాప్యంఉందో అలాగ మరణంలేని వస్తువుతో తాదాప్యం రావటంకోసం నెమ్మదిగా, స్థిరంగా సాధనచేసుకొంటూవెళ్ళాలి. మన

జీవితంలో ఎన్నిగంటలు మనగురించి మనం ఆలోచించుకొంటున్నాము, ఎన్నిగంటలు ఇతరులకుఇచ్చాము అనేదిచూసుకోవాలి. రోజుకు కనీసం ఒకగంటఅయినా ఇతరులక్షేమంకోసం, ఇతరులఅభివృద్ధికోసం కృషిచేస్తున్నామా? లేదు. ఇతరులక్షేమంకోసం కొంతఅయినాఆలోచించు. కొంతమంది బాహ్యంగా ఎన్నోసాధించగలరుకాని మనస్సును నిగ్రహించుకోలేరు. మనోనిగ్రహంకోసమే పూజ, జపం, ధ్యానం. అయితే మనోవికాశం ఒక్కరోజులోరాదు. నెమ్మదిగా ప్రయత్నంచేసుకొంటూరావాలి. అనేక జన్మలకృషివలన నీకుమనోవికాశం కలుగుతుంది. నీవు ఏదిమాట్లాడినా, ఏపనిచేసినా అది మనోవికాశానికి సహకరిస్తోందో, లేదో చూసుకోవాలి, మీరు రోజూ ఇల్లు తుడుచుకొంటారు అలాగే రోజూ మనస్సునుకూడా తుడుచుకో. ఇంటిలోదుమ్మును చీపిరితోతుడుస్తారు భక్తిద్వారా, ధ్యానంద్వారా, సేవద్వారా నీమనస్సులోఉన్న దుమ్మును తుడుచుకోవాలి. మానవుడికి సుఖంకావాలి. సుఖంకోరుకోవటంలో తప్పలేదు. అది బాహ్యాప్రపంచంలోనుండి, బాహ్యావిషయములనుండిరాదు. మనస్సుకులోచూపువస్తే, మనస్సుకు వికాశంకలిగితే, అదిహృదయంలోనికి వెళితే అప్పడు సుఖం నీకు అందుతుంది. జీవితంలో ఎటువంటి సంఘటనలువచ్చినా, ఎన్నికష్టాలువచ్చినా వాటిని ఎదుర్కోవాలి. లోపల శాంతినికాపాడుకోవాలి. పడ్డవాడుచెడ్డవాడుకాదు. మనకు ఏమిఅనిపిస్తుందిఅంటే పడ్డవాడుతక్కువవాడు,

> **ధ్యానమొక యుద్ధం వంటిది. ధ్యానం ప్రారంభించగానే ఇతర భావాలువచ్చి ముసురుకొని నీ లక్ష్యాన్ని చెదరగొట్టజూస్తూ వుంటాయి. సంతతాభ్యాసంవల్ల నీ ముఖ్యభావానికి బలం కలిగినప్పుడు యితర భావాలు దుర్బలముల్లై పలాయనం చిత్తగిస్తాయి.**
>
> **- భగవాన్ శ్రీ రమణ మహర్షి**





అన్నవాడుగొప్పవాడుఅనిపిస్తుంది. కాని అన్నవాడు అపవిత్రుడవుతాడు, పడ్డవాడుపవిత్రుడవుతాడు. అందువలన జీవితంపొడుగునా సహనాన్నికాపాడుకో. క్రమశిక్షణగా ఉండండి. క్రమశిక్షణలేనివాడు ఏపనిచేయాలన్నా నాకుటైములేదు అంటాడు, క్రమశిక్షణ ఉన్నవాడికి టైముదొరుకుతుంది.

జరిగిపోయిన సంఘటనలు జ్ఞానిని అటుగాని, ఇటుగాని ఒక్కఅంగుళంకూడా కదపలేవు. ఆయనదేహాన్ని, మనస్సును దాటివెళ్ళిపోయాడు అందువలన జరిగిపోయిన సంఘటనలుగాని, జరుగబోయేసంఘటనలుగాని ఆయనను ఏమీచెయ్యలేవు. చాపల్యం మనస్సుకు వస్తుంది. ఆ మనస్సును దాటినవాడికి చాపల్యంలేదు, వాడుస్థిరంగాఉంటాడు. నీవు పవిత్రుడుగాఉండు. పవిత్రుడుగాఉంటూ సత్కర్మచేయటం మానవద్దు. సత్కర్మ నిన్ను మహర్షిగా, మహాత్మునిగా తీర్చిదిద్దుతుంది. సజ్జనులతో సహవాసంవిడిచిపెట్టవద్దు. సద్గ్రంధాలు అధ్యయనంచేయటంలో అశ్రద్ధపనికిరాదు, సోమరితనంగా ఉండవద్దు. నీకుఏదైనా మంచిపనిచేయాలని సంకల్పంవస్తే బద్దకంవలన ఆపనిచేయటంమానవద్దు. బద్దకంతో మానివేస్తే మంచిపనిచేసే అవకాశంపోతుంది. కోరికతోపనిచేయవద్దు. కోరిక నిన్నుబంధిస్తుంది. చేసేపని నిర్లక్ష్యంగా చేయవద్దు, శ్రద్ధగాచేయండి. మాకు శాంతిలేదుఅని చాలామందిఅంటారు. లోపల వాసనలుఉన్నంతసేపు మీకుశాంతిదొరకదు. వాసనలు మనస్సను సరిగాఉండనీయవు. ఏతలంపుఅయితే, ఏవాసనఅయితే నిన్నుదేహంతోబంధిస్తోందో, నీమనస్సును బయటకు తీసుకొనివస్తోందో దానిని వేడిచేసి, కాల్చిబూడిదచేయటమే తపస్సు. ఎవరైనా తింగరగా మాట్లాడుతూఉంటే మీరుకంగారుపడకండి, వారిఅహంకారంకదిలిందిఅనిఅర్ధం. అహంకారంకదలటంవలన తింగరతనంవచ్చేస్తుంది. అహంకారం విజృంభించినపుడుగాని దానిప్రభావం మనకుతెలియదు అందువలన గురువు దానినికదిపి దానిగురించి మనకు తెలియజేస్తాడు, దానిని తొలగించుకోవటానికి మనకు శక్తినిఇస్తాడు.

ఈలోకం, దేహం, మనస్సు, చావుపుట్టుకలు, ఈప్రకృతిఅంతానీచమైనది. దీనికిఅతీతమైనదిఒకటిఉంది. నీమనస్సు ఊహించలేనిచేతనాప్రకృతిఒకటిఉంది. నీవుసాధనచేసి నీచప్రకృతినుండి బయటకువచ్చి, చేతనాప్రకృతిని అనుభవంలోనికి తెచ్చుకొంటే నీకుజ్ఞానం కలుగుతుంది, ఈనీచప్రకృతిలో ఏమీలేదుఅని అప్పడునీకుతెలుస్తుంది. ఈప్రకృతిలోజరిగేదంతా ఈశ్వరునికి తెలియకుండా జరగటంలేదు. అంతా ఆయనకు తెలుసు,

ఇదిఅంతా ఆయనేఆడిస్తున్నాడు. ఆయనకు శరణాగతిచెందు. ఆయనపాదాలను ఆశ్రయించకుండా నీవుదేహగతమైన నేనులోనుండివిడుదలపొందలేవు. మనకంటే భగవంతుడికి ఎక్కువతెలుసుఅని ముందుమనకు తెలియాలి. మనస్సుకు శక్తిలేకపోతే, భావనాబలంలేకపోతే సాధనచేయలేదు. ఆమనస్సును ఎలాబలోపేతంచేయాలో, నీజీవితంఎలా మలుపుత్రిప్పాలో నీకంటే నీతండ్రిఅయిన ఈశ్వరుడికిబాగాతెలుసు. నీకు ఆత్మజ్ఞానాన్నిఇచ్చేవాడు ఆయనే. ఆయన అనుగ్రహంలేకుండా నీకుజ్ఞానంకలుగదు. ఆయనకు శరణాగతిచెందు. నీఅహంకారంలోపలఉండి అల్లరిచేస్తోంది. ఈసృష్టిఅంతా ఈశ్వరసంకల్పంతో నడుస్తోందిఅని నీకుతెలిస్తే, ఆయనకు శరణాగతిచెందితే నీఅహంకారంచేసే అల్లరిఅంతా చల్లారిపోతుంది. నేనుభగవంతుడికంటే వేరుగాఉన్నాను, ఆత్మకంటేవేరుగాఉన్నాను అనుకొంటున్నావు. నీవుఆత్మకంటేవేరుగాలేవు, వేరుగాఉన్నానుఅనుకొనే తలంపును తీసిఒకప్రక్కనపెట్టు. భగవంతుడికి తెలియకుండా ఏదోచేద్దాముఅనుకోవద్దు. నీవలనఏమీఅవ్వదు. భగవంతునిసంకల్పంలేకుండా నీవలన ఒక్కగడ్డిపరకకూడాకదలదు. నావలన ఏదోఅవుతుంది అనుకొనేతలంపునుతీసి ఒకప్రక్కనపెట్టు. భౌతికప్రవర్తన ఎలా ఉందిఅనేదే కాకుండా నీమానసికప్రవర్తన ఎలా ఉందోకూడా చూసుకో. భౌతికప్రవర్తన బాగాఉన్నంతమాత్రంచేతసరిపోదు. మానసిక ప్రవర్తనకూడా బాగాఉండాలి. మరణానంతరం మనస్సు నీకూడా ప్రయాణంచేస్తుంది. అందువలన మనస్సు బాగుపడటంచూసుకో. లోపల మనస్సులో కుళ్ళిపోయి పైకి నాగరికతగా ప్రవర్తించటంవలన నీవుచెడిపోతావు. నీమస్సులో లోపంఉంటే దానిని సరిచేసుకో. నీమనస్సులోదోషంఉందిఅనుకో నీతెలివివలన దానిని తొలగించుకోలేవు, భగవంతునిపాదాలను ఆశ్రయించు. దేహప్రారబ్దంలో ఏదిరావాలోఅదివస్తుంది. అది ఈశ్వరసంకల్పం ప్రకారం జరుగుతుంది. ఈశ్వరసంకల్పాన్ని గౌరవించటంనేర్చుకో, నీఅహంకారం కాలిబూడిదఅవుతుంది.

పుట్టలోపాముఉందిఅనుకోండి. దానిని కర్రతో కొట్టనక్కరలేదు, నీవుపుట్టదగ్గర ఉండి దానిని జాగ్రత్తగాచూస్తూఉంటే అది బయటకువచ్చినా నిన్నుచూసి మరల లోపలకువెళ్ళిపోతుంది. నీవుఅక్కడేఉంటే అదిబయటకురాదు, దానికి ఆహారంఅందక చనిపోతుంది. అలాగే నీమూలతలంపు బయటకురాకుండా పరశీలనచేస్తూఉంటే దానికి ఆహారంఅందక, అదినశిస్తుంది. అదిబయటకువస్తే అన్నిగొడవలు వచ్చేస్తాయి, దాని తిరుగుడును మనం ఆపలేము, ఎటువెళుతుందో మనం చెప్పలేము. తలంపువచ్చినతరువాత నిగ్రహించుకోవటంకంటే తలంపురాకుండాచూసుకో. తలంపులురాకుండా చూసుకొంటూఉంటే, పరిశీలనకలిగిఉంటే, ఎఱుక కలిగిఉంటే నీకులోపలమౌళికమైన మార్పువస్తుంది. అప్పుడు దేహంనుండి, మనస్సునుండి విడిపోయి చైతన్యంతో కలిసిపోతూఉంటావు. అదినిజమైనమార్పు, అదిమౌళికమైనమార్పు. జ్ఞాని మాటలుచెప్పనక్కరలేదు, చూడనక్కరలేదు. ఆయన దేహంధరించిఉంటేచాలు ఆయనదగ్గరనుండివచ్చే ప్రేమప్రవాహంవలన నీకు మౌళికమైన మార్పువస్తుంది. నీకంటే అతీతమైన శక్తిఒకటిఉంది, భగవంతుడు ఉన్నాడుఅని హృదయపూర్వకంగా విశ్వసించు అప్పుడు నీమనస్సు ఆరోజుకారోజు పల్చబడిపోతుంది. ఇదిఇలాజరగాలి, నేనుఅది సాధించానుఅనుకొంటే నీశరణాగతిచెడిపోతుంది. కర్మను, కర్మఫలాన్ని ఈశ్వరపాదాలదగ్గర ఉంచు. భగవంతుడు నీకుఏదిఇస్తే దానితోసంతృప్తిపడు. ఈశ్వరసంకల్పం బలీయమైనది. దానికి నీ అహంకారం అడ్డువచ్చినాఅదిఆగదు, గెంటిఅవతలపారేస్తుంది. ఈశ్వరసంకల్పాన్ని అడ్డుకొనేది ఈసృష్టిలోఏదీలేదు. నీవుఏమీకోరికపెట్టుకోవద్దు. ఈశ్వరసంకల్పంలోఉంటే ఆపనిజరిగిపోతుంది. ఈశ్వరుడే నిన్ను కొండమీదకూర్చోబెట్టాలిఅనుకొన్నప్పుడు ఎవడుఆపగలడు. అహంభావన పెంచుకోవద్దు. ఈశ్వరభావన కొంచెం, కొంచెం పెంచుకొంటూవెళితే అహంభావన దానంతట అదేరాలిపోతుంది. అహంభావన ఈశ్వరభావనలో ఐక్యమవ్వాలి. ఆస్థితిచేరుకొనేవరకూ నీసాధనపూర్తికాదు. భగవంతుడి ఇష్టమే నాఇష్టంఅని నోటితోఅంటేసరిపోదు, నోటిమాటలకు భగవంతుడు మోసపోడు అదినీగుండెకుతాకాలి. శరణాగతిభావన లోపలఉండాలి. నీవు సర్వవిధాల ప్రయత్నంచేసి, నీశక్తిని, యుక్తిని ఉపయోగించి లోపలఉన్న ఈశ్వరునికి శరణాగతిచెందు. అప్పుడు నీపనిపూర్తిఅవుతుంది. చేసేదిఅంతాభగవంతుడే. ఆయన నీలోపలేఉన్నాడు. అన్నిభావాలతోటి, అన్నివిధాలప్రయత్నంచేసి నీలోపల ఉన్న భగవంతుడికి మినహాయింపులులేకుండా శరణాగతిచెందు. అప్పుడు అజ్ఞానంలోనుండి విడుదలపొందుతావు, మాయ దారిఇస్తుంది, భగవంతుడిలో ఐక్యమవుతావు.

ఓం నమో భగవతే శ్రీ రమణాయ

**సద్గురు శ్రీనాన్నగారి అనుగ్రహభాషణములు, 29-10-2001, విష్ణుపురం, భీమవరం**

ప్రియమైన ఆత్మబంధువుల్లారా,

బృందావనంలో గోపికలు కృష్ణుడిని ఎలాదర్శించారో అలాకృష్ణుడిని దర్శించాలనిఉంది అని ఒకరు భగవాన్‌ను అడుగుతున్నారు. కృష్ణుడుఅంటే వసుదేవుడు కుమారుడని నీవుఅనుకొంటున్నావు. కృష్ణుడుఅంటే ఒకరూపానికి, ఒకనామానికి పరిమితమైఉన్నాడని నీవు అనుకొంటున్నావు. కాని ఆయన ఏమిచెప్పాడుఅంటే నేను అందరి హృదయాలలో ఆత్మగా, చైతన్యంగా ఉన్నానని చెప్పాడు. ఆయన అందరిహృదయాలలోఉన్నాడు, నీహృదయంలోకూడాఉన్నాడు. మనం నామరూపాలకు పరిమితమై ఉన్నాముకాబట్టి ఆయననుకూడా ఒక రూపానికి, ఒకనామానికి పరిమితంచేస్తున్నాము. మన ఆలోచనావిధానం సక్రమంగాలేదు. చూచేవాడు ఎంతనిజమో చూడబడేదికూడా అంతేనిజం. మీమనస్సుతో దేవుడినిచూస్తారుఅనుకోండి మీమనస్సు ఎంతనిజమో ఆదేవుడుకూడా అంతేనిజం. మనస్సే మీరుఅనుకొంటున్నారుకాబట్టి, మనస్సు నిజం అనుకొంటున్నారుకాబట్టి ఆమనస్సుకు కనిపించేదేవుడుకూడా నిజంఅని మీకుఅనిపిస్తోంది. ఇది పారమార్థిక సత్యంకాదు. నీకు నేనుఅనేతలంపుఉంది. అదేమూలతలంపు. ఆమూలతలంపుమూలంలోనే నిజమైనదేవుడు ఉన్నాడు. భగవంతుడు నీహృదయంలోనేఉన్నాడు, బ్రహ్మం నీహృదయంలోనేఉంది. అది నిర్మలంగాఉంది, నిశ్చలంగాఉంది, ఏకంగాఉంది. దానిని అనుభవంలోనికి తెచ్చుకోవాలి. అదినిజమైన సాక్షాత్కారం. ఇప్పుడు నీకు దేహంనేనుగా ఎలావ్యక్తమవుతోందో, మనస్సు నేనుగా ఎలావ్యక్తమవుతోందో అలాగ నీలోపలఉన్న చైతన్యం, బ్రహ్మం నీకునేనుగా వ్యక్తమవ్వాలంటే నీకుదేహబుద్ధినశించాలి. ఇప్పుడు ఏదైతే నేను, నేను అంటున్నావో అది పరిశుద్ధమైననేనుకాదు దానిలో దేహం, మనస్సు, ఇంద్రియాలు, చావుపుట్టుకలు, లోకంలోనిదుమ్ముఅంతా కలిసిఉంది. మనం నేను, నేనుఅనేది చాపల్యంగాఉంటుంది, అదినిజంకాదు, అదికల్మషంతోకూడిననేను. నీవు అన్నివిధముల ప్రయత్నంచేసి ఆనేనునుతొలగించుకోవాలి. ఆనేనునశిస్తేగాని హృదయంలో ఉన్న వస్తువు నీకు గోచరంకాదు.

మనం తలంపునుబట్టి మాట్లాడతాము, తలంపునుబట్టి పనిచేస్తాము. అందుచేత





మనకు వచ్చేతలంపుల విషయంలో జాగ్రత్తగాఉండాలి. మంచితలంపులువచ్చేటట్లు చూసుకోవాలి. మంచితలంపులు రావటానికి సత్పురుషులతోటి, నీకంటే ఎక్కువచైతన్యస్థాయిఉన్నవారితోటి నీవు స్నేహంచేయాలి. నీకంటే ఎక్కువచైతన్యస్థాయి ఉన్నవారితోసహవాసం చేయటంవలన వారి వైబ్రేషన్స్‌నీమీదపనిచేస్తాయి. ఆధ్యాత్మికంగా అభివృద్ధి పొందటానికి వారునీకు సహకరిస్తారు. నీవుకోరే సాక్షాత్కారం విషయం కృష్ణుడికి విడిచిపెట్టు, ఆయనకు పూర్తిగా శరణాగతిచెందు. నీవుపనిచెయ్యి. నీకు అర్హతవచ్చినప్పుడు, యోగ్యతవచ్చినప్పుడు హృదయంలోఉన్న భగవంతుడు నీకువ్యక్తమవుతాడు. ఏకారణంవలన ఈజన్మవచ్చిందో అదేకారణంవలన రాబోయే జన్మవస్తుంది. ఏవిషయచింతనవలన మనకుఈశరీరంవచ్చిందో, మరల ఈశరీరంలోచేసే విషయచింతనవలన మరల దేహంవస్తుంది. విషయచింతనవలన జన్మలువస్తూఉంటాయి. మనకు ఆత్మచింతనలేదు. ఆత్మచింతనవలన మనకు ఆత్మానుభవం కలుగుతుంది. దేహం నేనుఅనుకొంటున్నాముకాబట్టి దేహం మరణించినప్పుడు నేనుమరణిస్తున్నానుఅనుకొంటాడు. వాడుమృత్యువుకులోనవుతాడు. దేహానికి మరణంరాకముందే తన హృదయంలోఉన్న మరణంలేనివస్తువుతో ఎవడైతే తాదాప్యంపొందుతున్నాడో, ఈదేహానికి నాకు ఎట్టి సంబంధంలేదు, దేహంపోయినా నేనుఉంటానుఅని ఎవడికైతే అనుభవంలోనికివచ్చిందో వాడిని అమృతుడుఅంటారు, అంటే మరణంలేనిస్థితిని పొందాడుఅంటారు. ఆస్థితి నీహృదయంలోనేఉంది దానిని పొందటానికి ప్రయత్నంచెయ్యి. ఇప్పుడు మనం ఎలామాట్లాడుకొంటున్నామో, ధ్యానబలంవలన దేవునితో అలాగమాట్లాడవచ్చు, దేవునిదర్శించవచ్చుకాని ఆత్మజ్ఞానంముందు, మరణంలేనిస్థితిముందు, సత్యస్థితిముందు ఇవిఅన్నీ క్రిందమెట్లు, రెండోపక్షం. ఇవిఅన్నీ సాపేక్షికసత్యములు. ఏదోదేవునితో మాట్లాడాము, దేవునిదర్శించాముఅని ఇటువంటి విషయాలమీద మోహపడవద్దు. మీరు అజ్ఞానంనుండి విడుదలపొందితేగాని సత్యవస్తువునుపొందలేరు.

సాధకుడు ఏమిచేయాలంటే జరిగిపోయిన గొడవలను తీసిఒకప్రక్కనపెట్టాలి. జరగబోయే విషయాలగురించి ఊహించకూడదు. ఏది ఎప్పుడు జరగాలో అప్పుడు జరుగుతుంది. మనస్సు కల్పించే విషయాలకూడావెళ్ళవద్దు. ఇతరులగొడవవద్దు, మిమ్మల్ని మీరుపరిశీలించుకోండి. చిన్నపనికూడా పెద్దమనస్సుతోచేయండి. మీరుతొందరగా పవిత్రులవుతారు. మీరుచేసేపని భగవంతుడుచూడడు, మీరు ఏభావనతో

ఆపనిచేస్తున్నారుఅనేది భగవంతుడుచూస్తాడు. దానినిబట్టి మీఆధ్యాత్మిక పురోగతి ఆధారపడి ఉంటుంది. నీవు సత్కర్మను ఆచరించు లోపల ఉన్న సద్వస్తువును తెలుసుకోవటానికి సత్కర్మనీకుసహకరిస్తుంది. ఎవరితోనూ చులకనగా మాట్లాడవద్దు, దానివలన రజోగుణం పెరుగుతుంది. మానవుడిలో దోషాలుపెరగటానికి తమోగుణం, రజోగుణం కారణం. దోషాలుతగ్గాలంటే సత్వగుణాన్ని ఆశ్రయించాలి. నీకు నచ్చిన మార్గంలో ప్రయాణించి నీహృదయంలోఉన్న నిజాన్ని తెలుసుకో. దానిని అందుకొనేవరకు నీకు స్వేచ్ఛలేదు, స్వాతంత్ర్యంలేదు. నీహృదయంలోఉన్న శాంతినీకుఅందినప్పడు బాహ్యపరిస్థితులుగాని, బాహ్యసంఘటనలుగాని నిన్ను ఏమీచేయలేవు. సత్పురుషుల సహవాసంవలన మనలోఉన్న బలహీనతలుతెలుస్తాయి, వారిలామనం ఎందుకు జీవించలేకపోతున్నామునఅనే ప్రశ్నవస్తుంది. మన హృదయంలో నిజంఉంది, అది మనకు అనుభవంలోలేదు అనికూడా మనకు తెలుస్తుంది. దానిని అనుభవంలోనికి తెచ్చుకోవాలిఅనే తపన మనకు కలుగుతుంది. దానిని అనుభవంలోనికి తెచ్చుకోవటానికి విచారణ అవసరం. పనికి జ్ఞానానికి విరోధంలేదు. పనిచేస్తూ జ్ఞానంపెంచుకోవాలి. మనిషిని పనివిడిచిపెట్టాలిగాని, మనిషి పనినివిడిచిపెట్టకూడదు. భక్తిపేరుమీద పనిదొంగలుఅయితే మీరుఎలాబాగుపడతారు, దేశం ఎలాబాగుపడుతుంది. మేజిక్‌లుచేసి సంపదను పెంచలేముకాని పనిచేసి సంపదనుపెంచవచ్చును. మనకు సామాజికస్పృహ ఉండాలి. స్వార్థం కొంచెంతగ్గించుకొని సామాజికస్పృహతో పనిచేస్తూఉంటే సమాజంబాగుపడుతుంది, దానివలన మనంకూడా బాగుపడతాము. జీవితంపట్ల మనకు పాజిటివ్ తింకింగ్ ఉండాలి. నెగిటివ్ తింకింగ్ పనికిరాదు. నెగిటివ్ తింకింగ్‌వలన రాబోయేజన్మలు నీచజన్మలువస్తాయి. పాజిటివ్ తింకింగ్‌వలన ఉత్తమజన్మలువస్తాయి.

పనిని యోగంలాగచేయాలి. మనంచేసేపని మనలను బంధించకూడదు. మనం ఏదైనా మంచిపనిచేసాముఅనుకోండి. దానిని ఎవరైనాపొగిడినా, ఎవరైనా విమర్శించినకూడా మనస్సులో వికారంరాకూడదు. మనస్సులో వికారంవస్తే మనంచేసిన పనే మనలను బంధిస్తుంది. అందువలన నింద, స్తుతులకు మనం అతీతంగాఉండాలి. నింద, స్తుతులకు అతీతంగాఉంటే అహంభావనకువెళ్ళే ఆహారంకట్ అయిపోతుంది. కారునడుస్తూఉంటేనే వెనకాల దుమ్మువస్తుంది అలాగే ఏదైనా పనిచేస్తూఉంటే పొగడ్తలు, విమర్శలువస్తాయి. వాటికి మనం రియాక్టు అవ్వకూడదు. కొంతమంది మంచిపనిచేసి





అందరూ మెచ్చుకోవాలిఅనుకొంటారు అదిఒకపిచ్చితనం. అందరూ మిమ్మల్ని ఎలామెచ్చుకొంటారు. సత్కర్మ విలువ సహృదయంఉన్నవాడికిమాత్రమే తెలుస్తుంది. చేసేపని నిర్మలంగాచేసుకొంటూవెళ్ళాలి. పొగడ్తలకు పొంగిపోకుండా, నిందలకు కృంగిపోకుండా మీబ్రెయిన్‌ను బేలెన్స్ చేసుకొంటూ వెళ్ళిపోవాలి. చివరిశ్వాసవరకు ఈశ్వరుడిమీద సజీవమైన విశ్వాసంకలిగిఉండాలి. ఎవరోవచ్చి నిన్నుబాగుచేస్తారని ఎదురుచూడవద్దు. నీమనస్సును బాగుచేసుకో. నీమనస్సు కంట్రోలులోఉంటే నీమనస్సే నీకుస్నేహితుడిగా పనిచేస్తుంది. నీమనస్సు కంట్రోలులోలేకపోతే అదే నీకు శత్రువుగా పనిచేస్తుంది. నీమనస్సు కంట్రోలులోఉంటే సమాజంఅంతా నీకు విరోధులుగాఉన్నా నిన్ను ఏమీచేసేదిలేదు. నీమనస్సు కంట్రోలులోలేకపోతే సమాజంఅంతా నిన్ను సుఖపెట్టాలన్నా సుఖపెట్టలేరు. నీవుపూజచెయ్యి, జపంచెయ్యి, ధ్యానంచెయ్యి ఏదోవిధంగా నీమనస్సును స్వాధీనంలోనికి తెచ్చుకో. భగవదనుభవం పొందటానికి నీమనస్సును, శరీరాన్ని, నీపరిసరాలను మేగ్జిమమ్ ఉపయోగించుకో. భగవంతుడు మనకు ఇచ్చిన అవకాశములను సద్వినియోగంచేసుకోవాలి, భగవదనుభవంపొందటానికి వాటిని ఉపయోగించుకోవాలి. భగవంతుడు ఇచ్చిన అవకాశములను దుర్వినియోగంచేస్తే తిరిగి ఆ అవకాశములను మనకు ఇవ్వడు. మీకుఉన్న ధనాన్ని, విద్యను, గౌరవాన్ని సమాజానికి ఉపయోగపడేటట్లు చెయ్యి, దానివలన ఈశ్వరానుగ్రహానికి పాత్రుడవుతావు. ఈశ్వరానుగ్రహం కలుగకుండా ఈశ్వరుడు తన స్వరూపాన్ని మనకు ఇవ్వడు. నేను ఇక్కడఉన్నాను, ఎక్కడో వైకుంఠంఉంది, అక్కడదేవుడు ఉన్నాడు ఇవిఅన్నీ వేరుబుద్ధిలోనుండి వచ్చినవే. హృదయంలోఉన్న సద్వస్తువు నీకు అనుభవంలోనికివస్తే ఈలోకంఅంతా నీలో ఐక్యమవుతుంది. ఇప్పడు నేనులోకంలోఉన్నాను అనుకొంటున్నాను. హృదయంలోఉన్న వస్తువు అనుభవంలోనికి వచ్చాక నాలోలోకంఉంది అనిపిస్తుంది. అప్పడు నిజమైన శాంతి వాడిని వరిస్తుంది. వారుపవిత్రంగాఉంటారు, ఏకంగాఉంటారు. వారికి దేహంఉన్నా లేకపోయినా, లోకం కనిపించినా కనిపించకపోయినా ఒక్కటే. వారు వారుగాఉంటారు. అదేఆత్మ, అదేచైతన్యం, అదేదేవుడు.

## సద్గురు శ్రీనాన్నగారి అనుగ్రహ భాషణములు

| | | | |
|---|---|---|---|
| 05-11-2001 టు 11-11-2001 | కేంపు | | |
| 18-11-2001 | ఆది | భీమవరం | రాయిలం శివాలయంలో |
| 19-11-2001 | సోమ | జువ్వలపాలెం | గీతామందిరం |
| 24-11-2001 | శని | తాడేపల్లిగూడెం | డి.ఆర్. గోయింకా మహిళా కళాశాలల ఆడిటోరియం ఉ॥ 10-00 లకు |
| 28-11-2001 టు 5-12-2001 | | అరుణాచలం | కేంపు |
| 30-11-2001 | శుక్ర | అరుణాచలం | దీపోత్సవం |



జిన్నూరు వాస్తవ్యులు, రమణ భక్తులు

**భూపతిరాజు వెంకట సుబ్బరాజు** గారు

ది. 18-10-2001 గురువారం స్వర్గస్థులైనారు. వీరు సుమారు ముప్పది నాలుగు సం॥లు పంచాయితీరాజ్ డిపార్టుమెంట్‌లో ఆఫీసరుగా పనిచేసినారు. వీరి పదవీ విరమణ తరువాత జిన్నూరు రమణక్షేత్రమునకు సేవలు అందించినారు. రమణక్షేత్రమును నివాసముగా చేసుకొని క్షేత్రవ్యవహారమును జాగ్రత్తగా నిర్వర్తించినారు. వీరి మరణము జిన్నూరు రమణక్షేత్రమునకు, రమణ భక్తులకు తీరనిలోటు. వారి ఆత్మకు శాంతిని ప్రసాదించమని రమణ భగవాన్‌ని ప్రార్థిస్తున్నాము.

- శ్రీ రమణక్షేత్రం, జిన్నూరు

## సద్గురు శ్రీ నాన్నగారిచే భీమవరంలో శ్రీ విష్ణు ఇంజనీరింగ్ కాలేజి ఫర్ ఉమెన్ ప్రారంభోత్సవం



జ్యోతి ప్రజ్వలనతో శ్రీ విష్ణు మహిళా ఇంజనీరింగ్ కాలేజిని ప్రారంభిస్తున్న శ్రీ నాన్నగారు



సద్గురు శ్రీ నాన్నగారితో శ్రీ బి.వి. రాజు గారు

పద్మభూషణ్ డా॥ బి.వి.రాజు ఫౌండేషన్ మరియు శ్రీ విష్ణు ఎడ్యుకేషనల్ సొసైటీ, విష్ణుపూర్, భీమవరంవారిచే నిర్మించబడిన శ్రీ విష్ణు ఇంజనీరింగ్ కాలేజి ఫర్ ఉమెన్ (కోస్తా ఆంధ్రలో ప్రప్రథమ ఏకైక మహిళా ఇంజనీరింగ్ కళాశాల) ది.29-10-2001 ఉదయం 11 గం॥లకు శ్రీ భూపతిరాజు వెంకట లక్ష్మీ నరసింహరాజు గారు (శ్రీ జిన్నూరు నాన్నగారు)చే జ్యోతి ప్రజ్వలన కార్యక్రమముతో ప్రారంభించ డమైనది. శ్రీ జిన్నూరు నాన్నగారు విద్యార్థినుల నుద్దేశించి ఆధ్యాత్మిక ప్రసంగాన్నందించి వారికి ఆశీస్సు లందించినారు. మరియు మధ్యాహ్నం గం॥ 3-00 లకు విద్యార్థినులు, తల్లిదండ్రులు మరియు ఆహ్వానితులనుద్దేశించి ఆధ్యాత్మిక ప్రసంగం చేసినారు. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల చైర్మన్ పద్మభూషణ్ డా॥ బి.వి.రాజు గారు ఇంజనీరింగ్ కళాశాల డైరక్టర్ డా॥ డి.ఆర్.రాజు గారు విద్యార్థినిలు వారి తల్లిదండ్రులకు కాలేజీలో ఉన్న విద్యా వసతుల, ప్రమాణాల గురించి విశదీకరించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన శ్రీ పి. కృష్ణగంగ రాజు గారు (జల్లి కాకినాడ) విద్యార్థినులకు ఫౌండేషన్‌యొక్క ఆశయాలను గురించి తెలియజేసినారు.

ఈ కార్యక్రమంలో ఫార్మసీ కాలేజి ప్రిన్సిపాల్ డా॥ డి.బి.రాజుగారు, ఎమ్.సి.ఏ. కాలేజి ప్రిన్సిపాల్ ప్రొ॥ పి.వెంకటరావుగారు, పాలిటెక్నిక్ కాలేజి ప్రిన్సిపాల్ శ్రీ సూర్యనారాయణగారు మరియు పారిశ్రామికవేత్తలు శ్రీ మంతెన సూరపరాజుగారు (ఈడూరు), శ్రీ కలిదిండి విజయ నరశింహరాజు గారు (మాజీ ఎమ్మెల్యే), ప్రముఖ కార్డియాలజిస్టు డా॥ రాజగోపాలరాజు గారు, డా॥ ఐ.వి.కె. జగ్గరాజు గారు తదితరులు పాల్గొన్నారు.

- డా॥ డి.ఆర్. రాజు, Ph.D., FIE., డైరక్టర్, విష్ణుపూర్ కాలేజెస్